



## శ్రవ్య గేయ నాటిక

పాత్రలు:
శక్తి: ఈ లోకంలోకి రాబోయే శక్తి
వ్యక్తి: ఆ లోకంలోకి పోబోయే వ్యక్తి
దేవత

ఆనందానికో అదనుంది,
విచారానికో వేళ ఉంది
మేమంతా
వినోదాన్నందివ్వడానికి తేలేదు
విషాద నిషానివ్వడానికి రాలేదు
వీలైతే వింత మానవుని గూర్చి
వివరిస్తాము వినండి శ్రమకోర్చి
జీవుల్ని జలగ్గై పీల్చేదేదో,
జీవితాల్ని వలుగ్గై చీల్చేదేదో
చిత్ర విచిత్రంగ చిత్రిస్తాము
మీ మనో నేత్రాలకు వివరిస్తాము
ముందుగా
మమ్మల్ని అర్థం చేసుకొమ్మని
మిమ్మల్ని అర్థిస్తున్నాము
వాస్తవిక దృశ్యాల్లేని
స్వప్న సౌధాగాధం
మా నాటక రంగస్థలం
రక్త మాంస రహితులు
శక్తి గల మా నటకులు
ఈ లోకంలోకి రాబోయే శక్తి
ఆ లోకంలోకి పోబోయే వ్యక్తి
మా వూహా కల్పిత పాత్రలు
ఇంత వరకు శ్రద్ధగ విన్నారా?
ఇది మా నాటకానికి నాంది
అదిగో ఆరంభం అవుతోంది
అందరూ సిద్ధంగ ఉన్నారా?

• • •

శక్తి : (భయంగా)
అమ్మో! దారి తప్పాను
అమ్మా! నిజం చెప్పాను
చూపించవూ నాకు దారి
కనిపించదేం రహదారి?
కళ్ళు తెరచుకొని
ముందుకు వెళ్ళాలా?
కళ్ళు మూసుకొని
వెనక్కు మళ్ళాలా?
ఏదీ దారి?
అడుగైనా ముందు
లేదు దారి!
ఈ అంధకారమందు.
ఆ లోకపు వెలుగు
అలవాటయి పోయి
ఈ లోకమంతా
అంధకారంలా
అగుపిస్తోందా?
అని పిస్తోందా?
ఒక్క నిముసం
ఇక్కడే ఆగితే
కాస్త వైకం వదిలి
కొత్త దృష్టి కలిగి
ఈ మసక చీకటిలో
మసలే శక్తి కలగవచ్చును.
(కొంచెం ఆగి)
ఆఁ నిజమే!
ఈ ప్రదేశమంతా
నా వూహాజనితమే!
ఆహా!
పైన వినీలాకాశం
క్రింద పచ్చికల విన్యాసం
ఆ రెండింటి నడుమ
అదిగో పర్వత కనుమ
(ఆగి)
అరె! ఇది కల కాదుగదా!
అర ఘడియలో ఇంత దూరమా!
ఇద యథార్థమైతే,
అదే భూలోకం
నిన్న మొన్నటి దాక
నివసించిన పూరిపాక
ప్రస్తుతం చేరబోయే,
ప్రశాంత ప్రదేశం
(ఆగి)
నా స్మృతి పథమే నాపై
పన్నాగం పన్నుతోందా?
లేక
నా కన్నులు శక్తికి మించి
అందాన్నాస్వాదిస్తున్నాయా?
ఆహా!
నల్లని ఆ మేఘావృతాకాశం
నీల సంద్రపుటలలపై
బంగరు భానుని కిరణాలు
అల దూర తీరాన
మానవ నివాసాలు
సుఖ దుఃఖాలు
మళ్ళీ భూలోకంలోకి
మనిషిగా పోతున్నా!
(ఆగి)
అయ్యో!
ఇంతకూ ఏదీ దారి!

దేవత :
నాయనా!
భూలోక ప్రయాణం
దినకాల ప్రమాణం!

శక్తి :
ఎవ రా పలికేది?
దేవతామూర్తా?

దేవత :
అవును.

శక్తి :
అయితే ఇంకా మన
లోకంలోనే ఉన్నానా?
చెల్లీ! భూలోకం చేరి
మళ్ళీ బ్రతకాలని కోరిక
నా మేలు కోరి,
చూపించు దారి

దేవత: (నవ్వుతూ)
పిచ్చివాడా!
చచ్చిపోయినా,
మళ్ళీ బ్రతకాలనా?
బ్రతుకుపై మమత,
మమకారం చావలేదూ?

శక్తి :
చెల్లీ!
పొంగి పొర్లే దాక
ప్రేమరసంతో స్వర్గం
నింపిన మధుపాత్రని.
వృథాగా పొర్లిపోయే
సుధను బాధపడే
వారందరికి పంచి
అందిస్తే తప్పా!
ఆనందిస్తే ముప్పా!
(ఆగి)
గత జీవిత భూలోకానుభవాలు
మరుగున పడుతున్న జ్ఞాపకాలు.
మొన్న విన్నాను మన లోకంలో,
ఎన్నాళ్ళయినా భూలోకంలో
శాంతి సౌఖ్యాల్లేవని
స్వర్గసీమ స్వప్నసీమేనని,
అందుకనే
భూలోకానికి పోయి,
నెలకొల్పుతా హాయి.



# మేలి ముసుగు

సోమంచి రామం

చెల్లీ !
నే చేసేది తప్పు కాకపోతే,
నువ్వు చూసేది ఒప్పే అయితే,
చూపించు సరైన మార్గాన్ని
చేరుతా నా బంధు వర్గాన్ని.

దేవత :
అయితే, ఇలా రా!
ఈ శిఖరాగ్రం నుంచి
బాగా పరికించు ,
భూలోకం అగుపించు.

శక్తి :
ఎక్కడ? అగుపించదేం?
మినుకు మినుకు మనెడి
తారకలే ఉన్నవి
లెక్కకు మించినవ్వి.
ఏదీ భూలోకం ?
(ఆగి)
చండ ప్రచండ జ్వాలలు
చెలరేగే ఆ అగ్ని గోళమా?
ఏదీ, భూలోకం?

దేవత :
అబ్బే! అది కాదు.
భూలోకం అంత
కాంతి వంతం కాదు.
అదొక చిన్న గోళం
శాంతి సౌఖ్యాల్లేని స్థలం.
అదిగో! అలా చూడు!
రంగు రంగు లీనుతూ
బొంగరంలా తిరిగే
ఆ గోళం ప్రక్కకు చూడు
అగుపించే దేమిటో!

శక్తి :
ప్రక్కన కనిపించే దేమిటి?
చిక్కని కటిక చీకటే.

దేవత:
మరోసారి పరికించు,
తప్ప కీసారి కనిపించు.

శక్తి :
ఆ! అదో అగుపిస్తోంది
ఏదో భగభగలాడే
అగ్ని కణం.
అదేనా భూలోకం?

దేవత : (నవ్వుతూ)
అబ్బే! అది భూలోకానికి
వెలుగు నిచ్చే దినకరుడు.

శక్తి :
అరె! ఆ గోళం చుట్టు
గిర గిర తిరిగేటి
ఆ చక్రాలేమిటి?

దేవత :
అవి గ్రహాలు!
వానిలో మూడోదాన్ని
బాగా చూడు!

శక్తి :
ఆ! చూస్తున్నా !

దేవత :
అదే! భూలోకం!
ఎంత చిన్నది?
ఎంత బాగున్నది?
అనుకుంటున్నావా?
కాని అక్కడ
అందం అగుపడదు.
ఆనందం వూసే లేదు.
వరింపరాని వ్యథలు,
భరింపలేని బాధలు,
అడుగడుగున అగుపిస్తాయి,
గడగడ లాడిస్తాయి.

శక్తి :
అయితే నువ్వు చెప్పే దేమిటి?
అసలు బ్రతుకంటే ఏమిటి?

దేవత :
బ్రతుకే ఒక తీరని బాధ,
కనిపించేదే వెలుగు
కాలిడేదే చీకటి,
వలపించేదే ఆశ,
విలపింప చేసేదే నిరాశ.

శక్తి :
ఈ మాటలతో
సడలిస్తున్నావు నా ధైర్యాన్ని
మరపిస్తున్నావు నా కర్తవ్యాన్ని,
నా మేలు కోరి,
చూపించవూ దారి!

దేవత :
అయితే క్షణం ఆగు,
అవసరమైన కార్యముంది.

శక్తి :
ఏమి టది?

**1982**
**కొత్త పుస్తకాలు...**

**ఆదివిష్ణు**
**శివతాండవం ..............12.00**
ఇది నూటికి నూరుపాళ్ళ నవ్వుల నవల! సరిగమల్తో తెలుగిళ్ళకు నవ్వుల పంట అందిస్తున్న హాస్య రచయిత ఆదివిష్ణు బ్రాండు హాస్యానికి 'శివతాండవం' ఒక మచ్చు తునక

**వి. మోహన్ కుమార్**
**ఊరు అంటుకుంది ..........16.00**
ఒక సంఘటనపట్ల సమాజంలో విభిన్నవర్గాలు ఎలా స్పందిస్తాయో వివరంగా తెలియచేసిన నవల. నేటి రాజకీయాలకు అద్దం పట్టిన సరికొత్త సంచలనాత్మక ప్రయోగాత్మక నవల!

**యర్రంశెట్టి శాయి-చంద్ర**
**నవ్వా-నవ్వించు 2 ..........12.00**
అరే! 21 రూపాయలకు ముప్ఫయ్ లక్షల నవ్వులా!
అవున్సార్! ఇందులో అబద్దమేమి లేదు. నవ్వా—నవ్వించు రెండు భాగాలు కొనండి ఆ రెండిట్లోనూ ఆరు పందలపైన జోకులూ—నూటపాతిక కార్టూన్లూ - కలిసి చదివినన్నిసార్లు గుణించుకుంటే—అబ్బో నిజమే!

**కుందుర్తి ఇందిరాదేవి**
**జీవితవనంలో కొత్తగాలి.......16.00**
కుటుంబంకొరకు తన బ్రతుకు ఎడారి చేసుకున్న సంధ్య, ఆమెకోసం అనుక్షణం తపించిన కిరణ్, ఆ ఇద్దరి జీవితాలలో విధి ఆడిన చెలగాటం. ఆంధ్ర పత్రికలో సీరియల్‌గా వెలువడి అశేష పాఠక లోకాన్ని అలరించిన నవల.

పుస్తకం ధరలో 5 రూపాయలు తగ్గించి M. O. పంపితే పోస్టు ఖర్చులు మేమే భరించి ఆ 5 రూ॥లకు వి.పి. పోస్టులో పంపుతాము.

**నవసాహితి బుక్ హౌస్..**
**ఏలూరు రోడ్. విజయవాడ-520002**

దేవత:
ఇప్పుడే మరణించిన
ఒక తరుణీ మణికి
దారి చూపించాలని
కోరి వేచి ఉన్నాను,
దారి కాచి ఉన్నాను,
దేహాలు విడిచిన ఆత్మలన్నీ
ఈ దోవనే పోతాయన్నా!
దాన్నే మరణమంటారు,
మానవులందరు.
స్వర్గం నుంచి నీలాగే,
సొదాగానే పోతారు.
క్రమ క్రమంగా
స్వాతిశయంతోను,
స్వలాభా పేక్షతోను,
బుద్రలు పని చేయిస్తారు,
వెర్రి ఆలోచనలు చేస్తారు
అవే వారి అసలు రూపాల్ని
మరుగుపర్చే మేలి ముసుగులు,
తెలిసిందా అసలు లొసుగులు.
అందుకనే
ఆ రమణి మణి
స్వర్గం చేరక ముందే
మేలి ముసుగు తొలగించి
ఆత్మజ్యోతి వెలిగించి
పైకి పంపటం నా విధి.
శక్తి:
అయితే,
నా కో వరం ప్రసాదించు!
నా ఈ కోరిక మన్నించు!
దేవత:
ఏమి టది?
శక్తి:
నా మేలు కోరి,
నీ కార్యభారం
నా కప్పగించు
తప్పు లేకుండ చేస్తా
తప్పకుండ నిర్వహిస్తా!
దేవత:
అమాయకుడా!
అనుకున్నంత తేలిక కాదు.
శక్తి:
ఏమిటి!
మేలి ముసుగు తొలగించి
ఆత్మజ్యోతి వెలిగించటం
అంత కష్టమా? అయినా
నా కది ఇష్టమే!
అనుగ్రహించు!
సరే!—అలాగే కానియ్యి!
అయితే దృష్టి అటు పోనియ్యి!
ఆమె వస్తోంది!
భూలోక సాంగత్య దోషం
సాంతం పోలేదు పాపం
ఆద మరచిన నిద్దురలో
కలలు కంటున్నట్లు
అడుగులు తడబడుతూ
నడిచి వస్తోంది!
(నిశ్శబ్దం)
వ్యక్తి: (స్త్రీ)
(దూరాన కలవరింతగా)
ఆగండి! వెళ్ళకండి! !
నన్ను వదలకండి!
నా శిరోబాధ పోయినా,
జ్వర తీవ్రత తగ్గినా,
నేను పరున్నట్టు లేదే!
అనంతాకాశంలోకో
ఎక్కడెక్కడికో
రెక్కలు కట్టుకుని
ఎగిరి పోతున్నట్లుంది
ఆః.. అక్కడే నాకు శాంతి
అయినా కావాలి విశ్రాంతి!
(నిశ్శబ్దం)
దేవత:
చూశావా!
ఆమె ఆలోచనలు
గతించిన జీవిత వాసనల్ని
ఇంకా విసర్జించలేదు.
స్త్రీ:
ఎవరిది?— రా! దగ్గరకు రా!
నీతో ఒక మాట చెప్పాలి!
వింటావా! తప్పకుండా!
నా చెల్లికి ఋణ పడ్డాను.
ఇంతలోనే జబ్బు పడ్డాను
పైకం తనకు దక్కదేమోనని
పాపం బిక్కు బిక్కు మంటోంది!
అసలు వడ్డీతో సహా అప్పు,
తప్పక చెల్లిస్తానని చెప్పు.
నేను మరణించనని
జబ్బు నయమవుతుందని
డబ్బు చెల్లిస్తానని చెప్పు!
చెప్తావా! (ఆగి) అరె!
మాట్లాడరేం!
నేను కలగంటున్నానా?
దేవత:
చూశావా! ఈ జ్ఞాపక శక్తి,
క్షణ క్షణానికి క్షీణిస్తుంది.
వ్యక్తి:
ఆః! నిజమే! కలే!
అడిగో! సూర్యుడు!
ఇడిగో! చంద్రుడు!
పచ్చని పచ్చిక బయళ్ళు,
రండి, దగ్గరకు రండి! !
ఎవరో! రండి! !
నా చెల్లితో చెప్పండి!
తప్పక తీరుస్తానని—
ఏయ్! ఎక్కడి కలా పోతావ్!
వేయి మైళ్ళు వెళ్ళిపోతున్నావ్!
వస్తున్నా! నిన్ననుసరిస్తున్నా!

అబ్బా! ఇంత నీరసమా?
ఈ మేలి ముసుగే భారమా?

దేవత :
ఆఁ! ఆమె లేచింది!
పో! మేలి ముసుగు తొలగించు!
ఆత్మజ్యోతి వెలిగించు!
జాగరూకత వహించు!
కర్తవ్యం నిర్వర్తించు!

( నిశ్శబ్దం )

శక్తి :
అమ్మా ! వచ్చాను.
సహాయం తెచ్చాను.

వ్యక్తి :
నా కా సహాయం ?
ఎంత సాహసం?
ఎంత మోసం ?
ఇంతకూ ఎవరు నీవు?

శక్తి :
అంత ఆవేశ మెందుకమ్మా !
భూలోకానికి పోయే శక్తిని!

వ్యక్తి :
ఆదంతా అబద్ధం
ఆలాటిది వాకు విరుద్ధం.

శక్తి :
పోనీ ఇప్పుడు—
ఇటు చూడు
ఇక్కడే ఉన్నాను
నమ్ముతావా?

వ్యక్తి :
తంత్రులేని వాద్య సంగీతం
ఆకారాలేని ఆత్మలు
అవని యం దుండటం
అసంభవం
అందుకని నీకూ
ఉండాలి వో ఆకారం !

శక్తి :
అదే రహస్య ప్రకృతి
నే ధరించే మానవాకృతి!

వ్యక్తి :
ఎక్కడ ? భూలోకంలోనా?

శక్తి :
అవును ! ఈ రోజే వెడుతున్నా !

వ్యక్తి :
ఇది యథార్థం కాదు.
నువ్వు చెప్పేదే నిజమైతే
వా మాటేమిటి మరి ?

శక్తి :
నీ శరీరం ఇప్పుడే
మరణించింది.

వ్యక్తి :
ఆఁ! మరణించిందా !
అదే నిజమైతే
భూ జను లింకా దాన్ని
రుజువు చేయలేదేం?

శక్తి :
రుజువు చేయలేదూ !
ఎంత ఆశ్చర్యం !
అవును,
వారి ప్రపంచం
ప్రస్తుతం
నా కనూహ్యం !

వ్యక్తి :
నీ మాటే యథార్థమా?
అయితే
ఇదే స్వర్గ ధామమా?

శక్తి :
అయ్యో ! వెర్రిదానా?
ఈ పర్వత కనుమకు
చాల దూరం స్వర్గం.
ఆ దేవత చెప్పిందే
యథార్థం.
ఆ లోకాన్ని
ఈ లోకాన్ని
ఏకం చేసే
వారధి
ఈ పర్వత పంక్తి
పరిధి.

వ్యక్తి :
మంచిది !
అయితే స్వర్గానికి
ఉందా లో మార్గం !
వెడతా నా మార్గాన్ని,
చేరుతాను స్వర్గాన్ని,
కోరుతాను పునర్జన్మని !

శక్తి :
ఏమన్నావు? స్వర్గం పోయి
పునర్జన్మెత్తుతావా?

వ్యక్తి :
ఏం? ఎందుక్కూడదు?

శక్తి :
అబ్బే ! ఏముంది?
అక్కడ గతించిన
జీవితానుభూతులన్నీ
సారం పోయిన ద్రాక్షలు.

వ్యక్తి :
ఆఁ! నేను మరణిస్తే
నా పేరు పోతుందా !
వా వూరు పోతుందా !
ఆ స్వర్గానికి పోతే
నన్నెవరు గుర్తిస్తారు?
ఎవ రాహ్వానిస్తారు ?
చెప్పు ! నేను స్వర్గం చేరాలి !
అందుకు నేనేం చేయాలి !

శక్తి :
ముందుగా నీ మేలి
ముసుగు తీసేయ్ !

వ్యక్తి :
అమ్మో ! మేలి ముసుగే !


కాలిన గాయమా?





కాలితే వెంటనే రాయండి బర్నాల్ —
కాలిన గాయాలకు ప్రత్యేక చికిత్స

కాలిన గాయాల బాధే వేరు.
కాలిన గాయాలు చురుక్కుమంటూ నొప్పి పెడతాయి. కాలితే పొక్కులు లేస్తాయి. వాటికి కావలసింది గాయాలను మాన్పే మందు—బర్నాల్ యాంటిసెప్టిక్ క్రీమ్. బర్నాల్ చల్లదనాన్నిచ్చి వెంటనే ఉపశమనాన్నిస్తుంది. పొక్కులు లేవకుండా వెంటనే ఆపుతుంది. కాలిన గాయాలను త్వరగా మాన్పే మందు, బర్నాల్ యాంటిసెప్టిక్ క్రీమ్‌లో ఉంది.

ఎప్పుడూ బర్నాల్‌ని ఇంట్లో ఉంచుకోండి.






బర్నాల్
కాలిన గాయాలకు ప్రత్యేక చికిత్స

RC 5641

అష్ట కష్టా లనుభవిస్తూ
ఎన్నో నష్టాలు భరిస్తూ
యావజ్జీవితం శ్రమిస్తూ
కోరిన నమూనాలో
తయారు చేసుకొన్నాను.
నలుగురిలో గుర్తింపున
కిదే నా జీవిత శరణం
నన్నాదుకునే ఆభరణం
లోకంలో ఇలాటివి ఉన్నా
దీని కేదీ సాటి లేదన్నా!

శక్తి :
అయితే అది వదిలేదాక,
స్వర్గానికి పోలేవు ఇక!

వ్యక్తి :
నిన్ను నమ్మలేకున్నా
ఈ ముసుగే లేనిచో
నా బ్రతుకేంగాను?
నే నెవర్ని ?

ఏదో ముసుగేసుకోకపోతే
ఎందుకూ కొరగావు
చచ్చేదాక చంపేస్తారు.
ఇచ్చ వచ్చినట్లు ఈడ్చేస్తారు!

శక్తి :
ఏమంటున్నావు?
ఆ లోకంలో
ఒకరి కొకరు సాయం
చేసుకోరా పాపం!

వ్యక్తి :
అరె! ఇంత అజ్ఞానుడివే!
నాకు జ్ఞానం బోధించబోయావే!
ఇలాగే నీ వా లోకంలో ప్రవర్తిస్తే
ఎలాగూ ప్రజలు పరిహసిస్తారు!

శక్తి :
అలాగా! అక్కడి
ప్రజలెలా మారిపోయారు!
నిజాయితీకి రోజుల్లేవూ!

అక్కడ మానవులంతా
సమానులనీ
దయాశీలురనీ
కలలు కన్నాను.

వ్యక్తి :
మట్టిలో పుట్టి
మట్టిలో గిట్టే
వారికి దయెందుకు ?

శక్తి :
అవును—
ఇదే నిజమైతే
నా దృష్టికి
ఆ భూలోకం
అతి భయంకరం
భీకర నరకం!

వ్యక్తి :
నాయనా!
ఇక్కడిలాగా

భూలోకానికి హాయి
నెలకొల్పాలనుకున్నా హాయి
కలిగించాలనుకున్నా దయ!


వ్యక్తి :
భూలోకంలో దయకు
జాలికి లేదు తావు!

శక్తి :
అర్థమయింది!
అందుకా నీ వీ
మేలి ముసుగు
తయారు చేసింది ?

వ్యక్తి :
హమ్మయ్య!
ఇప్పటికైనా తెలిసిందా
ముసుగు విలువ!
ఇప్పుడు చెప్పు
స్వర్గాని కేది దారి ?

శక్తి :
ఆ ముసుగు వదిలేదాక
పోలేవు స్వర్గాని కింకా!

వ్యక్తి :
ఇంకా బెదిరిస్తావా?
( నిశ్శబ్దం )
మాయ చేసి
మోసం చేసి
మేలి ముసుగు
నీ సొంతం
చేసుకోవాలనా
ఆలోచన!
మంచిది. నీ
వంచనలో బడను
నీకు నేను లోబడను.
నా దోవేదో నేనే
ఎంచుకుంటాను.
సెలవు—
(నిశ్శబ్దం)




శక్తి :
అది మామూలు వస్త్రమే
సాదా ముసుగు మాత్రమే!

వ్యక్తి :
కాదు! అంతేకాదు!!!
అది నా జీవాకృతి!
నా జీవన భృతి!
ఆ ముసుగే పోతే
నా వ్యక్తిత్వమే లేదు
లక్షలాది ప్రజల్లో నన్ను
వీక్షించే వారే ఉండరు!
నీకు బ్రతకాలని ఉంటే
ఇదే కావాలా అందుకు ?

శక్తి :
ఏమిటి నీ మాటల కర్థం?

వ్యక్తి :
ఏమిటా ? అమాయకుడా ?
ఆ లోకంలో, భూలోకంలో

జాలి, అంతఃకరణ,
సానుభూతి, కరుణ
అక్క డగుపించవూ!

వ్యక్తి!
జాలి, దయ అవి
ఎండమావుల్లాటివి.

శక్తి :
అయితే అక్కడ
జరిగేది రణమేనా ?
రణగొణ ధ్వనేనా?

వ్యక్తి :
అవును. ప్రతినిత్యం
మానవ సమూహం
స్వార్థంకోసం
సాగిస్తుంది రణం!

శక్తి :
తమలో తమకే వైరమా ?
ఇక పురోభివృద్ధి ?

అక్కడ మెలిగావా
కుక్కలా చూస్తారు!
ధర్మం జయిస్తుందని
అధర్మం నశిస్తుందని
బోధించావా
బోల్తా పడ్తావు!
జాగ్రత్త!
అహాన్ని చంపుకున్నా సరే!
అందరికీ దాసోహమన్నా సరే!
అవలీలగ జయిస్తావు!
నాలాగే ఏదో ఒక
మేలి ముసుగు వేసుకో!
అంతరాత్మలో మెదిలే
అంతఃకరణ తొలగించు
అందర్నీ అర్థం చేసుకో
హాయిగా ఆనందిస్తావు!

శక్తి :
ఇంత క్రితమే

దేవత : (గద్దిస్తూ)
ఆగు! ఎక్కడికి
నీ పయనం ?

వ్యక్తి :
స్వర్గానికి!

దేవత :
అలాగా! స్వర్గం చేరేముందు
అహం చావాలి నీ ఆత్మయందు,
నీ మేనిపైనున్న
మేలి ముసుగు తొలగాలి!

వ్యక్తి :
నువ్వూ ఇదే అంటున్నావా?
అది లేకపోతే స్వర్గంలో
నన్ను గుర్తించే దెలా?
అది నా జీవిత శరణం
న న్నాదుకునే ఆభరణం!

దేవత :
అవన్నీ పగటి కలలు!

వ్యక్తి :
అయితే మమ్మల్నెలా
గుర్తిస్తారు?
దేవత :
స్వర్గలోకంలో
పుర్ర మాత్రాన
గుర్తిస్తారు!
వ్యక్తి :
అయితే ముసుగు
వదిలేయాల్సిందేనా ?
అయ్యో !
నా జీవాకృతి !
జీవనభృతి !
వదలలేకున్నా !
దేవత :
విసిగించక
ముసుగు
తీసేయ్ !
వ్యక్తి :
తీయలేను !
దేవత :
అయితే అఘోరించు !
ఇక్కడే అనుభవించు !
కాలం ఖర్మం !
కలిసొచ్చేదాక.
మిడి మిడి జ్ఞానం
నశించిపోయేదాక
ఇక్కడే వేచి ఉండు !
వ్యక్తి :
ఆఁ! అమ్మ బాబోయ్ !
అంతదాక
వేచి ఉండలేను!
దేవత :
అయితే ముసుగు తీసేయ్ !
వ్యక్తి :
ఏం చేసేది !
ముందు నుయ్యి
వెనుక గొయ్యి
భయం ఒక ప్రక్క
కోరి కొక ప్రక్క
వేశాయి పీఠం
నా హృదయంలో
ఏం చేసేది ?
అయినా
తప్పదు
ముసుగు తీసేస్తా !
(ఆగి)
హమ్మయ్య !
హృదయం తేలిక పడింది
మదిలోని కోరిక తీరింది
ఎదురే లేదిక నా జీవికి
పదండి పోదాం ముందుకి !
దేవత :
ఆఁ! వెడదాం ! ఆగు !
మరి నీవో ! శక్తి !
వస్తాం మరి ! సెలవు !
(నిశ్శబ్దం)

శక్తి :
ఇకపై
నా దారి భయంకరం
అగమ్యగోచరం
నా వాలకం చూసి
భూలోకంలో అంతా
పరిహసిస్తారని
పరిపాలిస్తారని
ఆ రమణిమణి
నిక్కచ్చిగ నొక్కి చెప్పింది !
ఏం చేసేది !
(ఆలోచనగా)

ఆఁ! పోనీ ఆ మేలి
ముసుగు వేసుకొంటే !
మళ్ళీ ఆమెలా
వెళ్ళి హాయిగా
బ్రతకచ్చు !
(ఆగి)
ఆహా !—సరిగా సరిపోయింది
ముసుగు నాకే అతికింది
ఎవ రెదిరిస్తే ఇక నాకేం ?
ప్రపంచాన్నంతా పరిపాలిస్తా
నన్ను గుర్తించేదాక హింసిస్తా !
ఆఁ! ఇదే నా నిశ్చయం !
వెళ్ళాలి ! భూలోకానికి !
వెడుతున్నా ! సెలవు !

దేవత :
ఆహా !
మతి పోయినట్టు
గోతిలో పడ్డట్టు
భూలోకాన్ని
వెతుక్కుంటూ
పోయినట్టున్నాడు!
పాపం ! అమాయకుడు !
ఇంతేగా !
జీవితం !

('క్లిఫర్డ్ బాక్స్' రచించిన '
ది క్లోక్'కు
స్వేచ్ఛానువాదం )

ఓ.ఓ.బి బ్లూ డిటర్జెంట్ పౌడరు
చాలా తక్కువ ఖర్చుతో
మీ బట్టలకొక ప్రత్యేక చలవ
ఇవ్వడానికి-

ఓ.ఓ.బి బ్లూ డిటర్జెంటు వాషింగు పౌడరు నురుగులో తెల్లదనం ఇచ్చే ఓ ప్రత్యేక పదార్థమున్నది. తళతళలాడే మీ బట్టల తెల్లదనానికి, లాండ్రీ వుతుకులాంటి కొత్తదనానికి, మరియు మీ బట్టల సురక్షితానికి, ఈ ప్రత్యేక పదార్థమే కారణము.—

అల్ట్రా మెరైన్ అండ్
పిగ్ మెంట్సు
లిమిటెడ్
రాణిపేట,
తమిళనాడు




కేవలము
బట్టకి నాలుగు
పైసలే!

ఓ.ఓ.బి
బ్లూ డిటర్జెంట్ పౌడరు

Sista's-UPL-82 A 81.Tel